# సాయి సూర్య

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 04 మార్చి 2025 | పేజీలు : 4





## లారీ యజమానుల సంఘం కార్యాలయం ప్రారంభించిన చండూర్ ఎ.ఎస్.ఐ.

## కూరగాయలు, ఆకుకూరల ద్వారా అత్యధికంగా లాభాలు

- -జిల్లా ఉద్యానవన అధికారి కే సురేష్
- -గడ్డ మల్లయ్య గూడ, చౌదర్పల్లి, మంతన్ గౌరెల్లి లో పర్యటన
- -రైతులకు ఉచితంగా విత్తనాలు, పరికరాలు పంపిణీ
- -రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

మిగతా 2లో



## బెల్లం టి.. ఆరోగ్యానికి సురక్షితం

- -రోగ నిరోధ శక్తి పెంచుతుంది
- -జీర్ణ క్రియ సమస్యలు ఉన్నవారికి అద్భుతమైన ఔషధం
- -శీతాకాలంలో బెల్లం టి చాలా అవసరం
- -మాల్ లో సంపూర్ణ అమృతుల్య బెల్లం చాయ్ ప్రారంభం
- -మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు






## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే

మిగతా 4లో

# విద్య ,ఉపాధికి, పెద్దపీట

### ఫరూక్ నగర్ హైస్కూల్ కు రూ. 43.50 లక్షల నిధులు మంజూరు

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ బాబర్అలీ ఖాన్

### పట్టణ అధ్యక్షులు చెన్నయ్య, ఆధ్వర్యంలో మీడియా సమావేశం

షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి3): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు, మూడు తరగతుల గదుల నిర్మాణం కోసం 43 లక్షల 50 వేల రూపాయలు నిర్మాణం కోసం మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎంతో పట్టుదలతో కళాశాలలకు, ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో కృషి చేస్తున్నారని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఫరూక్ నగర్ ప్రభుత్వ హైస్కూల్ పాఠశాలలో మూడు తరగతులను నిర్మించడానికి ప్రభుత్వం 43.50 లక్షల రూపాయలను మంజూరు చేసిందని ప్రకటించారు. దీనికి సంబంధించిన జీవో ప్రతిని మీడియాకు విడుదల చేశారు.

# అనధికార ప్లాట్ల మరియు లేఅవుట్ల క్రమబద్ధీకరణ




షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 3):

కేశంపేట్ మండల అభివృద్ధి అధికారి ప్రకటన ఏమనగా...

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కేశంపేట్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న అనధికార ప్లాట్లు మరియు లేఅవుట్లు క్రమబద్ధీకరణ పథకం (%ూ=ూ% 2020) అమల్లో భాగంగా ఎల్ఆర్ఎస్ ఫీజు సోమవారం తేదీ 3- 3 -2025 నుండి 31 -3 -2025 వరకు చెల్లించినచో ఫీజులో 25% శాతం రాయితీ వర్తిస్తుంది అని అలాగే ఆన్లైన్ లో పేమెంట్ చేసుకోవచ్చు ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన ఏ విధమైనటువంటి సమాచారం కావాలన్నా కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని (సెల్ ఫోన్ నెంబర్ 81 252 0 9 8 4 9) మరియు ఎల్ఆర్ఎస్ 20 20- దరఖాస్తులు చేసుకున్న వారికి మండల పరిషత్ కాల్ సెంటర్ ద్వారా సమాచారం కూడా ఇవ్వడం జరుగుతుంది. కావున అందరూ దరఖాస్తుదారులు ఈ యొక్క 25% శాతం రాయితీని వినియోగించుకొని 31 -3-2025 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజును చెల్లించి ప్లాట్ మరియు లేఔట్ రెగ్యులర్ రైజ్( క్రమబద్ధీకరణ) చేసుకోనుటకు అవకాశం ఉన్నట్లు కేశంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

# డాక్టర్ అబ్బయ్య కి పితృవియోగం

**పలువురు నేతలు పరామర్శ**

**తండ్రి జ్ఞాపకాలను నెమరు వేసుకొని కంటతడి**





యాచారం సూర్య న్యూస్ ( మార్చి 03):. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, యాచారం గ్రామానికి చెందిన గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ అబ్బయ్య తండ్రి ఎల్లయ్య సోమవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆయన ప్రార్థివ దేహానికి రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు , గాంధీ ఆసుపత్రి వైద్యులు, లక్ష్మీ డయాగ్నస్టిక్ వైద్యులు సిబ్బంది, స్నేహితులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్టర్ అబ్బయ్య మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకాలను నెమరు వేసుకుని కన్నీటి వీడ్కోలు పలికారు. పేద కుటుంబంలో పుట్టి తన తండ్రి ఆశీస్సులతో డాక్టర్ అయ్యానని ఏడ్చుకుంటూ చెప్పారు. ఆయన మరణ వార్త వినడం చాలా బాధాకరమని వాపోయారు. ఈ కార్యక్రమంలో బంధువులు పెద్ద ఎత్తున అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# మతాలు వేరైనా దేవుడు ఒక్కడే





నందిగామ సూర్య టుడే మార్చి 3
ఇఫ్తార్ విందులో కేశమౌని శీను (సదర్ శీను)
రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో రంజాన్ మాసం పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేశమౌని శీను (సదర్ శీను).. అనంతరం శీనుమాట్లాడుతూ ప్రేమభావాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణ%శీ%, సత్యం, కరుణ, సోదర భావం , శాంతిని కలిగినా మార్గాన్ని ప్రజలందరూ అనుసరించి రంజాన్ మాసం ఆనందోత్సవాలతో జరుపుకోవాలనీ మతాలు వేరైనా దేవుడు ఒక్కడే అని ప్రజలు గ్రహించాలని దేవుని దీవెనలతో నందిగామ గ్రామపంచాయతీ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడు ఆశీర్వదాలు ఇవ్వాలని మైనార్టీ సోదరులకు వాళ్ళ కుటుంబ సభ్యులకు రంజాన్ మాసం ఇఫ్తార్ విందు శు భాకాంక్షలు తెలియజేశారు..

# నల్గొండ నుంచి చండూర్ మీదుగా హైదరాబాద్ వైపు కు బస్సులను పెంచాలి



చండూర్ మార్చి 3 (సూర్య టుడే): నల్లగొండ నుంచి చండూరు, హైదరాబాద్ రూట్ లో బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ఉద్యమకారులు కళ్లెం సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం చండూరు లో ఆయన మాట్లాడుతూ... నల్గొండ నుంచి చండూరు మీదుగా మాల్, చౌటుప్పల్ రూట్లలో బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్సుల కుదిరింపు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండాకాలం, పెళ్లిళ్ల సీజన్ కావడంతో బస్సులకొరకు గంటల తరబడి బస్సుల కొరకు ప్రయాణికులు నిరీక్షిస్తున్నారు అని అన్నారు. నల్లగొండ నుంచి చండూరు మీదుగా మాల్ రూట్ లో, చౌటుప్పల్ రోడ్లలో బస్సులను పెంచాలని కోరారు. ఎండాకాలం, విద్యార్థులకు పరీక్షల సందర్భం, జాతర సీజన్లను దృష్టిలో పెట్టుకొని అధికారులు బస్సులను పెంచాలని అతను ఈ సందర్భంగా కోరారు.

# నేటి నుంచి(మంగళవారం) చండూరు జాతర



చండూరు మార్చి 3 (సూర్య టుడే):
మార్చి 4 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు చండూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరగనుంది. స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలను ఉదయం 50 జతల ఎద్దుల శకటం(ఎడ్ల బండి) మీద అమర్చిన మగ్గంపైన తయారు చేయనున్నారు. ఈ సందర్భంగా చండూరు పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది. 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ,నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు కావలసిన ఏర్పట్లన్నీ పూర్తయ్యాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

# కూరగాయలు, ఆకుకూరల ద్వారా అత్యధికంగా లాభాలు




యాచారం సూర్య న్యూస్ ( మార్చి 03):. మండలంలో గడ్డ మల్లయ్య గూడ, చౌదర్పల్లి, మంతన్ గౌరవెల్లి లో జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే సురేష్, తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ వ్యవసాయ అధికారి శ్రీహరి, వెంకట్ ప్రసాద్, ఇబ్రహీంపట్నం ఉద్యానవన అధికారిని నవీన, యాచారం మండల వ్యవసాయ అధికారి రవినాథ్, గునుగల్ క్లస్టర్ అధికారి జి రాధమ్మ తో కలిసి కూరగాయలు పండిస్తున్న రైతుల పొలాలను సందర్శించారు. రైతుల దగ్గర సాగు వివరాలను, వారు పడుతున్న ఇబ్బందులను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఆకుకూరల ద్వారా అత్యధికంగా లాభాలు గురించి ఆరా తీశారు. పండ్ల ఉత్పాదకతను పెంచడానికి అవసరమైన విత్తనాలను, పరికరాలను సరఫరా చేయాలని నిర్ణయించారు. రైతులకు విత్తనాలు, ఎరువులు పవర్ విడర్, బాక్సులు, మినీ రైన్ స్పింకర్స్, మార్కెట్ అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వసంత, సంతోష్ కుమార్, ఏ ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఆగపల్లి చౌరస్తా సమీపంలో రోడ్డు ప్రమాదం

- ద్విచక్ర వాహనదారుడు మైలారం జంగయ్య అక్కడికక్కడే
- మృతి. భార్యకు, కుమార్తెకు తీవ్రగాయాలు.
- బృంగి ఆసుపత్రికి తరలింపు.





మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 2మంచాల మండలం ఆగపల్లి చౌరస్తా సమీపంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంచాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎరగండ్లపల్లి గ్రామం, మర్రిగూడం మండలం, నల్గొండ జిల్లాకు చెందిన మైలారం జంగయ్య 27 భార్య మైలారం పార్వతమ్మ 25 కుమార్తె అశ్విత 9 ద్విచక్ర వాహనం టీఎస్07హెచ్ జె3603 (హోండా షైన్) పై పైఆగపల్లి చౌరస్తాకు చేరుకోగానే నిందితుడు నర్సింగరావు వయస్సు 54 నెక్సాస్ కార్ టీఎస్07 హెచ్ వి 0976 తో టక్కరివ్వగా సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు మైలారం జంగయ్య తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య మైలారం పార్వతమ్మ, కుమార్తె అశ్విత
తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన వైద్యం కోసం భాగ్యనగరంలోని బృంగి ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మంచాలఇన్స్పెక్టర్ ఏ. మధు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే విద్య ,ఉపాధికి, పెద్దపీట

ఇందులో భాగంగా పాఠశాలలో గతంలో కొందరు బి ఆర్ఎస్ నాయకులు పాఠశాల భవనాన్ని కొంతమేర కూల్చివేశారని కానీ దాన్ని స్థలంలో మరో పాఠశాల గదులను నిర్మించలేకపోయారని, కాలయాపన చేశారని , విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా, కొన్ని గదులను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షాద్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఇంటి ముందు ప్రభుత్వ పాఠశాల గదుల నిర్మాణం కూల్చివేసి, కాలయాపన చేశారని పట్టించుకున్న పాపాన పోలేదని, అభివృద్ధి చేసింది లేదు కానీ ఎంతో అభివృద్ధి చేశాము అని గొప్పలు చెప్పుకుంటారని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రజాలు ఆదరించి గెలిపించాక.. పాఠశాల అధ్యాపక బృందం అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసెంబర్ నెలలో పాఠశాల అభివృద్ధి గురించి వివరించగా.. ఎమ్మెల్యే శంకర్ స్పందించి వాటి స్థలంలో మూడు తరగతి గదులు నిర్మించేందుకు కృషి చేశారని అందులో భాగంగానే 43.50 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసేందుకు కృషి చేశారని తెలిపారు. గతంలో ఈ పాఠశాలపై గత ప్రభుత్వ పెద్దలు తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఏది ఏమైనాప్పటికీ పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి అంచలంచలుగా ఫలిస్తుందని వారు కొనియాడారు. ఇప్పటికే నియోజకవర్గంలో కొందుర్గు మండలంలో 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. మొగలిగిద్ద ప్రభుత్వ పాఠశాల లో కూడా అత్యాధునిక విద్యా వసతి సదుపాయాలను రేవంత్ రెడ్డి కృషితో కల్పించబోతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యార్థుల కోసం కాస్మోటిక్స్ చార్జీలు మరియు మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యత మైన భోజనం, సరుకులు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే అని అన్నారు. ఫరూక్ నగర్ ప్రభుత్వ పాఠశాల గదుల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామని గుర్తు చేశారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్వచ్ఛందంగా గ్రామస్తుల వ్యాపారస్తుల సహకారంతో ఎమ్మెల్యే అభివృద్ధి కోటాలో నిర్మిస్తున్నామని వివరించారు, మొదటి స్లాబ్ పూజ ఆదివారం ప్రారంభించిన విషయం తెలిసిందేనని అన్నారు. విద్య వైద్యం సంక్షేమం నియోజకవర్గంలో అభివృద్ధి గత పాలకుల నిర్లక్ష్యం చేశారని బి ఆర్ఎస్ టీఆర్ ఎస్ అంటూ కాలయాపన చేస్తూ.. నిర్లక్ష్య ధోరణిలో అభివృద్ధి నీ కుంటూ పడేశారని రఘు అన్నారు. ఈ వీడియో సమావేశంలో షాద్ నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ బాబార్ అలీఖాన్ మరియు పట్టణ పార్టీ అధ్యక్షుడు కే. చెన్నయ్య, రఘునాయక్, మాట్లాడినారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజు గౌడ్, కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్, మైనార్టీ నాయకుడు ముబారక్ అలీ ఖాన్, మురళీమోహన్( అప్పి), సయ్యద్ ఖదీర్, మాజీ కౌన్సిలర్ చటాన్ పల్లి శ్రీనివాస్, ఖదీర్, పాష, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలి.

### అదే నా కు మీరు ఇచ్చే బర్త్డే గిఫ్ట్..

### కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి


**జన్మదినం పురస్కరించుకొని టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ**





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 3): కేశంపేట్ మండలంలోని పలు,ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులు పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ లోపాస్ కావడమే నాకు మీరు ఇచ్చేబర్త్డే గిఫ్ట్ అని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ, వేముల నర్వ, కేశంపేట, నిడుద వెల్లి, కాకునూర్, కొండారెడ్డి పల్లి, ఎక్లాస్ ఖాన్ పేట్,కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతోపాటు కేశంపేట కస్తూర్బా గాంధీ,విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని పలు సూచనలు ఇచ్చారు. బోర్డ్ ఎగ్జామ్ ఆడుతూ పాడుతూ ఎలాంటి ఒత్తిడి, లేకుండా హ్యాపీగా సంతోషంగా రాయాలని సూచించారు. ఒత్తిడికి లోను కాకుండా పాఠ్యాంశాలు నేర్చుకోవాలని వివరించారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని రేపటి భవిష్యత్ మీరేనని విద్యార్థులలో ప్రేరణ నింపారు. విద్యార్థుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. జన్మదిన సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

## బెల్లం టి.. ఆరోగ్యానికి సురక్షితం



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 03):. బెల్లం టి ఆరోగ్యానికి సురక్షితం, రుచిని అందించడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలో మాల్ లో పీపుల్స్ ఆసుపత్రి ఎదురుగా సంపూర్ణ అమృతుల్య బెల్లం చాయ్, ప్రొప్రైటర్ దేంది సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... యువత స్వయంకృషితో ఎదగాలని కోరారు. బెల్లం టి అనేది చెరుకు లేదా ఖర్జూర రసము నుండి తీసుకోబడిన సహజ తీపి పదార్థమని అన్నారు. ఇది శరీరానికి తక్షణం శక్తినిస్తాయి. ఇది ఒక అద్భుతమైన సహజ శక్తి బూస్టర్ గా అని చెప్పవచ్చు. శీతాకాలంలో బెల్లం టి తీసుకోవాలని ఆయన వాక్యానించారు. బెల్లం టి రక్తనాళాలను, రక్తప్రసరణను సజావుగా ప్రేరణ చేస్తుందన్నారు. రక్త పోటు ఉన్నవారికి ఆహారంలో బెల్లం చేర్చడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. జీర్ణ సమస్యలు ఉన్నవారికి అద్భుతమైన ఔషధం అని చెప్పారు. గతంలో మన తాతలు, ముత్తాతలు, తల్లిదండ్రులు అత్యధికంగా బెల్లాన్ని వాడారు. సైన్సులో బెల్లం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిర్ధారించారు. అందుకని మాల్ మార్కెట్లో పీపుల్స్ ఆసుపత్రి ఎదురుంగా 24 గంటలు టీ స్టాల్ ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అమృత సాగర్, కేసరి, మూడెడ్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, అరవింద్ నాయక్, ముత్యాల వెంకటరెడ్డి, లిక్కి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, లిక్కి రంగారెడ్డి, రాజి రెడ్డి, చింతపట్ల, నల్లవెల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కానమోని జంగయ్య, పెండ్యాల యాదగిరి, కానమోని అశోక్ , పొలమోని రామకృష్ణ యాదవ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్. ఆర్. ఎస్ (లే అవుట్ రెగ్యులరేషన్ స్కీం)పై సంబంధిత అధికారులతో సమావేశం

## కలెక్టర్ సి నారాయణరెడ్డి.



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్యా టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 3
ఎల్.అర్.ఎస్.కు దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఎల్.అర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అక్రమ లేఔట్ లోని ఫ్లాట్లను క్రమబద్ధీకరించేందుకు
తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల స్థాయి మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్ లు అక్రమ లేఅవుట్లుచేసిన లేఅవుట్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ఫ్లాట్ దారున్ని ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు. ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట ఆడియో రికార్డింగ్ చేసే స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించారు.
ఎల్ఆర్ఎస్ అప్లై చేసిన లబ్ధిదారులకు ఎల్ఆర్ఎస్ రుసుము మార్చి 31,2025 సంవత్సరం లోపు రుసుం చెల్లించినట్లయితే 25% తగ్గింపు ఉంటుందని లబ్ధిదారులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున చదివి వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులు లే అవుట్లకు సంబంధించి మండల స్థాయిలో రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ వారు ఎప్పటికప్పుడు పరిశీలించి దరఖాస్తులను డిస్పోస్ చేయాలని సూచించారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 3
మంచాల మండలం అస్మత్పూర్ గ్రామంలో విజిబుల్ పోలింగ్ కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఏసిపి కెపివి రాజు ఇబ్రహీంపట్నం, ఎస్ ఐ లాలయ్య, ఏ ఎస్ఐ సతీష్, సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు, డయల్ 100, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం, మహిళా భద్రతాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి రాజు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వలన అనర్ధాలు కలుగుతాయని అన్నారు. గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడితే వాటి వలన కలిగే దుష్ప్రభావాలను తోటి వారికి చెప్పి వాటి బారిన పడకుండా చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులతో స్నేహం చేయవద్దని మంచి అలవాట్లు అలవర్చుకొని సమాజంలో సోదరభావంతో మెలగాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు, యువత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లారీ యజమానుల సంఘం కార్యాలయం ప్రారంభించిన చండూర్ ఎ.ఎస్.ఐ.




చండూర్ మార్చి 3 (సూర్య టుడే):
చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శివాలయం దగ్గర ఆదివారం రోజు నూతనంగా ది చండూర్ మండల లారీ యజమానుల సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎ.ఎస్.ఐ. విచ్చేసి నూతన ఆఫీస్ ప్రారంభించడం జరిగింది. చండూర్ ఎ.ఎస్.ఐ. మాట్లాడుతూ లారీ యజమానుల సంఘం విజయ పథం లో ముందు కు కొన్న సాగాలని అన్నారు. అద్యక్షులు బోయపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో భాద్యతలు అప్పజెప్పి నందుకు లారీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలని తెలిపారు. ఉపాధ్యక్షులు మాదగోని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో లారీ యజమానుల అంత ఒక్కటై రిజిస్ట్రేషన్ నెంబర్ చేయించుకున్నాం. చండూర్ మండలం ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన తో కలిసి ముందుకు వచ్చాం, మా సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా మాకు పని కలిపించే విషయం లో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకొని చండూర్ పట్టణానికి కంపెనీలు తీసుకొనిరావాలని కోరారు. మాకు ఉపాధి అవకాశాలు అందుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ది చండూర్ లారీ యజమానుల సంఘం అధ్యక్షులు బోయపల్లి స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు మాదగోని వెంకన్న గౌడ్, గౌరవ అధ్యక్షులు వీరమల్ల ముత్యం గౌడ్, కోశాధికారి నర్రాముల సురేష్ యాదవ్, సహాయ కార్యదర్శి అనంతుల మల్లేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు కావలి యాదగిరి ముదిరాజ్, పందుల వెంకటేష్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, ముక్కామల వెంకన్న యాదవ్, చొప్పరి రవి యాదవ్, వీరమల్ల విజయ్ కుమార్ గౌడ్, కాటపల్లి మురళి గౌడ్, మాధగోని రాజు గౌడ్



పాల్గొనడం జరిగింది.

## మారుతి చికెన్ సెంటర్ ప్రారంభించిన - ఇర్గి రామన్న



చండూర్ మార్చి 3 (సూర్య టుడే):
చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో చండూర్ మున్సిపల్ కో కన్వీనర్ ఇర్గి రామన్న మారుతి చికెన్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, స్వామి, సైదులు, చిలువేరు బిక్షపతి, బొల్లం శంకర్ యాదవ్, అనంత శివ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సూచన.**




రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 3 యాసంగి సాగు నీటి సరఫరా,నీటిపారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. సి.ఎస్. మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదలశాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండి పోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.

ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.

సాగు నీరు సరఫరా, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.

## ఇర్గి రామన్న ను ఘనంగా సన్మానించిన - లారీ అసోసియేషన్



చండూర్ మార్చి 3 (సూర్య టుడే): చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో శివాలయం దగ్గర ఆదివారం రోజు నూతనంగా ది చండూర్ మండల లారీ యజమానుల సంఘం కార్యాలయం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ చండూర్ మున్సిపల్ కో కన్వీనర్ ఇర్గి రామన్న ను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ది చండూర్ లారీ యజమానుల సంఘం అధ్యక్షులు బోయప లిస్వామి గౌడ్, ఉపాధ్యక్షులు మాదగోని వెంకన్న, గౌడ్ గౌరవ అధ్యక్షులు వీరమల్ల ముత్యం గౌడ్, కోశాధికారి నర్రాముల సురేష్ యాదవ్, సహాయ కార్యదర్శి అనంతుల మల్లేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు కావలి యాదగిరి ముదిరాజ్, పందుల వెంకటేష్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, ముక్కామల వెంకన్న యాదవ్, చొప్పరి రవి యాదవ్, వీరమల్ల విజయ్ కుమార్ గౌడ్, కాటపల్లి మురళి గౌడ్, మాధగోని రాజు గౌడ్ పాల్గొనడం జరిగింది.

## కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం 51 వేల రూపాయల విరాళం.**



కొత్తూరు, సూర్య టుడే (మార్చ్ 3)బీకురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి బిఆర్ఎస్ సీనియర్ కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం రూ.51 వేల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ చేతుల మీదుగా విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కాడాల శ్రీశైలం మాట్లాడుతూ.. నా వంతు ఈ చిన్న సహాయాన్ని అందిస్తున్నాను. ఆ భగవంతుడి కృపతో మున్ముందు అనేక దైవ కార్యక్రమాలకు, సహాయం అందించేందుకు ఎల్లవేళలా సంసిద్ధమై ఉంటాను. ఆయన సంతోషం వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎం.పీ. బూర నర్సయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన - బి జె పి నాయకులు



చండూర్ మార్చి 3 (సూర్య టుడే):
ఆదివారం రోజున బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ ముద్దుబిడ్డ మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చండూర్ టౌన్ ప్రెసిడెంట్ పందుల సత్యం గౌడ్, జిల్లా కార్యదర్శిలు బుడిగే అశోక్ గౌడ్, చిలువేరు దుర్గయ్య, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాటి సతీష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చండూరు మార్చి 3 (సూర్య టుడే):చండూర్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడి కొత్తపాటి సతీష్ జన్మదిన సందర్భంగా ఆదివారం హైదరాబాదులో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించి మున్ముందు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశీర్వదించండ%శీ% జరిగింది.